విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలి

ప్రజాశక్తి - కడప అర్బన్

విద్యార్థులు లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు వెళ్లాలని మెడ్ ఈజీ (ఢిల్లీ) కోచింగ్ సెంటర్ నిపుణులు పేర్కొన్నారు. శుక్రవారం కెఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ కళాశాలలో గేట్ పరీక్షపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు సమగ్ర అవగాహనతో, అంకిత భావం, క్రమశిక్షణ కలిగి ఉండాలని చెప్పారు. గేట్‌లో ఉత్తీర్ణులైతే ఉన్నత విద్యా అవకాశాలే కాకుండా ఉపాధి లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ నాగేశ్వర ప్రసాద్, ఇసిఇ విభాగాధిపతి డాక్టర్ హేమలత, ఇఇఇ విభాగాధిపతి డాక్టర్ ప్రియదర్శిని, సమన్వయ కర్తలు డాక్టర్ ఆదినారాయణరెడ్డి, డాక్టర్ కుమార్‌రెడ్డి, ఈశ్వర్‌రెడ్డి, సిసిసి విభాగం సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

టిడిపిలో తొలగని ఉత్కంఠ

- ఆ నాలుగు టికెట్లు గల్లంతే
- రాజంపేట బిజెపికే?
- జమ్మలమడుగులో ఫ్యామిలీ పేచీ!

టిడిపిలో టికెట్ల ఉత్కంఠ తొలగలేదు. టిడిపి జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు రెండు విడతల్లో కడప, అన్నమయ్య జిల్లాలోని 13 అసెంబ్లీ స్థానాల్లో తొమ్మిది స్థానాలకు టికెట్లు కేటాయించిన సంగతి తెలిసిందే. తాజాగా శుక్రవారం మూడో విడత కింద ప్రకటించిన 11 అసెంబ్లీ టికెట్లలో జిల్లాల్లోని పెండింగ్ స్థానాల ప్రకటన లేకపోవడం ఉత్కంఠగా మారింది. కడప, అన్నమయ్య జిల్లాల పరిధిలోని జమ్మలమడుగు, బద్వేల్, రాజంపేట, రైల్వేకోడూరు అసెంబ్లీ టికెట్ల కేటాయింపు వ్యవహారం కొలిక్కి రాలేదు. ఆశావహుల్లో ఆశలు సన్నగిల్లినట్లు తెలుస్తోంది.

ప్రజాశక్తి - కడప ప్రతినిధి

టిడిపిలో అనిశ్చితి రాజ్యమేలుతోంది. పొత్తు పేరుతో టికెట్లు కేటాయింపు పట్ల చూపుతున్న నాన్చుడు ధోరణి కనిపిస్తోంది. కడప జిల్లాలో కడప, కమలాపురం, మైదుకూరు, ప్రొద్దుటూరు, జమ్మలమడుగు, పులివెందుల, బద్వేల్, అన్నమయ్య జిల్లాలో రాయచోటి, రాజంపేట, రైల్వేకోడూరు, మదనపల్లి, తంబళ్లపల్లి, పీలేరు అసెంబ్లీ స్థానాలు ఉన్నాయి. 13 అసెంబ్లీ స్థానాలకుగాను రెండు విడతల్లో తొమ్మిది స్థానాలకు టికెట్లు ప్రకటించారు. మిగిలిన జమ్మలమడుగు, బద్వేల్, రాజంపేట, రైల్వేకోడూరు స్థానాలకు పొత్తు పేరుతో బిజెపి, జనసేన అభ్యర్థుల పేర్లు కేటాయించనున్నట్లు తెలుస్తోంది. మూడవ విడతలో ప్రకటించే అవకాశం ఉండని ఆశించిన ఆశావహులకు నిరాశ తప్పలేదు.

రాజంపేట వయా విజయనగరం!

కడప, అన్నమయ్య జిల్లాలోని ఆ నాలుగు పెండింగ్ స్థానాల్ని బిజెపి, జనసేన అభ్యర్థులకు కేటాయించే అవకాశం కనిపిస్తోంది. రాజంపేట అసెంబ్లీ టికెట్టు బిజెపికి కేటాయించి, విజయనగరం టికెట్టు టిడిపి అంటిపెట్టుకునేందుకు అవసరమైన చర్చలు సాగిస్తున్నట్లు తెలుస్తోంది. రాజంపేట పార్లమెంట్ టికెట్టును సైతం బిజెపికి వదిలే అవకాశాలు ఉన్నాయనే వాదన వినిపిస్తోంది. వదేళ్లుగా పార్టీని బలోపేతం చేసుకున్న అసెంబ్లీ ఇన్‌ఛార్జులను పొత్తు పేరుతో నిరాకరిస్తుండటం కేడర్‌లో నిరుత్సాహం నెలకొంది. రాజంపేటలో వైసిపి, టిడిపి మధ్య హోరాహోరీగా సాగే అవకాశాలు ఉన్నాయనే అంచనాల నేపథ్యంలో బిజెపికి కేటాయించడమేమిటనే వాదన వినిపిస్తోంది. అన్నమయ్య జిల్లాలో మిగిలిన రైల్వేకోడూరు రిజర్వు స్థానాన్ని జనసేనకు కేటాయించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

'ఆది'లోనే హంసపాదు

జమ్మలమడుగు వ్యవహారం 'ఆది'లోనే హంసపాదు సామెతను తలపించింది. బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆదినారాయణరెడ్డి పోటీ చేయడానికి సిద్ధమైన సంగతి తెలిసిందే. బిజెపి అధిష్టానం లాబీయింగ్ ద్వారా టికెట్ సాధించుకునేందుకు ప్రయత్నం చేశారు. ఆయన పోటీ చేయడం పట్ల కుటుంబంలో చీలిక రావడంతో వెనుకడుగు వేసినట్లు తెలుస్తోంది. రెండు నెలల కిందటి నుంచే జమ్మలమడుగు టిడిపి ఇన్‌ఛార్జి భూపేష్‌రెడ్డి తనదైన శైలిలో పాదయాత్ర నిర్వహిస్తూ ప్రజా సమస్యల ప్రస్తావన ద్వారా ప్రజలను ఆకట్టుకునే పనిలో నిమగ్నం కావడం తెలిసిందే. ఇటువంటి పరిస్థితుల్లో బిజెపి పొత్తులో భాగంగా కడప పార్లమెంట్ టికెట్టును అడుగుతున్నట్లు ప్రచారం నడుస్తోంది.

బద్వేల్ బరిలో ఎవరు..?

బద్వేల్ రిజర్వు స్థానంలో పోటీకి బిజెపి కసరత్తు చేస్తోంది. బద్వేల్ ఉప ఎన్నికలో బిజెపి అభ్యర్థిగా పోటీ చేసిన పనతల సురేష్ పోటీ చేసే అవకాశాలు ఉన్నట్లు తెలుస్తోంది. ఉప ఎన్నిక బరి నుంచి ప్రధాన ప్రతిపక్ష టిడిపి, జనసేన తప్పుకున్న సంగతి తెలిసిందే. ప్రతిపక్ష పార్టీ మద్దతుతో బిజెపి అభ్యర్థికి 24 వేల ఓట్లు లభించిన సంగతి తెలిసిందే. ఇటువంటి పూర్వరంగంలో ప్రతిపక్ష టిడిపి, జనసేన సంయుక్త మద్దతుతో మరోసారి అధికార వైసిపి, కాంగ్రెస్ అభ్యర్థులతో తలపడేందుకు సిద్ధమైనట్లు కనిపిస్తోంది. కేంద్రంలోని బిజెపి సర్కారు సిఎఎ గైడ్‌లైన్స్ ప్రేమ్ చేసిన నేపథ్యం లో 2,17,769 ఓటర్లలో 30 వేల ముస్లిమ్, సుమారు 70 వేల దళితుల ఓట్లు తీవ్ర ప్రభావం చూపించే అవకాశం ఉంది. ఏదేమైనా పొత్తు ధర్మం పేరుతో బద్వేల్ టిడిపి అభ్యర్థిగా బరిలో నిలవనున్నట్లు ప్రచారమైన రోశన్న, రాజంపేటలో జగన్మోహన్‌రాజు, బత్యాల చెంగల్రాయులకు టికెట్ నిరాకరణ అనేది తేటతెల్లమవుతోంది.

ఎన్నికల కమిషన్ సూచనలను కట్టుదిట్టంగా అమలు చేయాలి

జిల్లా ఎన్నికల అధికారి విజయ్‌రామరాజు

విసిని ఉద్దేశించి మాట్లాడుతున్న జిల్లా ఎన్నికల అధికారి విజయ్‌రామరాజు

ప్రజాశక్తి - కడప

భారత ఎన్నికల కమిషన్ సూచనలను, నిబంధనలను కట్టుదిట్టంగా అమలు చేయాలని జిల్లా ఎన్నికల అధికారి వి.విజయ్ రామరాజు రిటర్నింగ్ అధికారులకు సూచించారు. శుక్రవారం విజయవాడ ఎన్నికల ప్రధాన అధికారి కార్యాలయం నుంచి ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు తీరుపై అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్, రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా సమీక్ష నిర్వహించారు. కార్యక్రమానికి స్థానిక కలెక్టరేట్ బోర్డు మీటింగ్ హాల్ నుంచి జిల్లా ఎన్నికల అధికారితోపాటు జాయింట్ కలెక్టర్ గణేష్ కుమార్, కడప నగర కమిషనర్ ప్రవీణ్ చంద్, డిఆర్ఒ గంగాధర్ గౌడ్ హాజరయ్యారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం రిటర్నింగ్ అధికారులతో జిల్లా ఎన్నికల అధికారి మాట్లాడుతూ జిల్లాలో మోడల్ కోడ్ ఆఫ్ కాండెక్ట్ (ఎంసిసి) అమలుపై ఇచ్చిన సూచనలు తప్పనిసరిగా పాటించాలన్నారు. జిల్లాలో ఎలక్ట్రానిక్ సీజర్స్ మేనేజ్మెంట్ సిస్టం వినియోగాన్ని విస్తృతం చేయాలన్నారు. జిల్లా పరిధుల్లోనే కాకుండా సరిహద్దు ప్రాంతాల్లోనూ నిఘాను పటిష్టం చేయాలన్నారు. ఎన్నికల సంఘం జారీచేసిన తాజా మార్గదర్శకాల ప్రకారం దాదాపు 33 ఎసెన్షియల్ శాఖలకు చెందిన ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించారనిచెప్పారు. వీటిలో ముఖ్యంగా పోలీస్, విద్యుత్, రవాణా, పోస్టల్ తదితర శాఖలతో పాటు ఎన్నికల విధులకు (సంబంధిత అథారిటీ లేఖతో) హాజరయ్యే మీడియా ప్రతినిధులకు, అనుమతించిన శాఖల ఉద్యోగులకు పోస్టల్ బ్యాలెట్ సౌకర్యాన్ని కల్పించాలని ఆదేశించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమల్లో ఉన్న నేపథ్యంలో 'సువిధ' సేవలపై దృష్టి సారించాలన్నారు. రాజకీయ పార్టీలు నిర్వహించే ఎటు వంటి కార్యక్రమాలకైనా ముందుగా అనుమతి తీసుకునేలా చూడాలన్నారు. నేరుగా కానీ, ఎన్కోర్ పోర్టల్ ద్వారా కానీ అందే దరఖాస్తులను వెంటనే పరిశీలించి సకాలంలో అనమతులను మంజూరు చేయాలన్నారు. శాంతి భద్రతల నిర్వహణ విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఓటర్ల జాబితా నుంచి పేర్లను తొలగింపునకు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఫార్మ్-7 లను, ఫార్మ్-8 లను చట్టబద్ధమైన విధానంలో ఈ నెల 26లోగా పూర్తిగా పరిష్కరించాలని ఆదేశించారు. నూతన ఓటర్ల నమోదు విషయంలో ఎంతో అప్రమత్తంగా ఉండాలని, చివరి నిమిషంలో హడావుడిగా ఓటర్ల నమోదు కార్యక్రమాన్ని చేపట్టవద్దన్నారు. క్రమపద్ధతిలో వ్యక్తిగతంగా ధాఖలు చేసిన ఫార్మ్-6 లను క్షుణ్ణంగా పరిశీలించిన తదుపరి మాత్రమే నూతన ఓటర్లుగా నమోదు చేయాలని సూచించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలకు సంబంధించి ఎన్నికల సంఘానికి పంపాల్సిన నివేదికల విషయంలో ఏమాత్రం అలసత్వం వహించకూడదని సూచించారు. కార్యక్రమంలో కౌసర్ భానో, చంద్రమోహన్, ఆర్ఒలు మధుసూదన్, శ్రీనివాసులు, వెంకట రమణ, ప్రత్యూష, ఎస్ఎస్ఎ పిఒ .ప్రభాకర్ రెడ్డి, డిఐఒ విజయ్ కుమార్, హెచ్.సెక్షన్ సూపరింటెండెంట్ ధనుంజయ పాల్గొన్నారు.

వైసిపి అరాచకాలను తిప్పికొట్టాలి

-'నిజం గెలవాలి'లో భువనేశ్వరి

ఓబుల్‌రెడ్డి కుటుంబ సభ్యులను ఓదార్చుతున్న భువనేశ్వరి

ప్రజాశక్తి-కలసపాడు

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి చేసే నియంతృత్వ పరిపాలనను, అరాచకాలను ప్రజలు ఓటు అనే ఆయుధం ద్వారా తిప్పి కొట్టాలని తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. చంద్రబాబు అక్రమ అరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో మృతి చెందిన బి.కోడూరు మండలంలోని గుంటపల్లికి చెందిన ఓబుల్‌రెడ్డి, కలసపాడు మండలంలోని లింగారెడ్డిపల్లెకు చెందిన సగిలి డేవిడ్, బ్రాహ్మణపల్లెకు చెందిన నల్లగుండ్ల వెంకటయ్య, తెల్లపాడుకు చెందిన బసిరెడ్డి చెంచిరెడ్డి కుటుంబ సభ్యులను శుక్రవారం భువనేశ్వరి పరామర్శించి ఓదార్చారు. వారి చిత్రపటాలకు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ గడచిన నాలుగున్నర సంవత్సరాల్లో తెలుగుదేశం పార్టీ కార్యకర్తల పైన వైసిపి కార్యకర్తలు దౌర్జన్యం చేశారని పేర్కొన్నారు. ప్రస్తుతం జరగనున్న ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే కార్యకర్తలకు సముచిత న్యాయం చేస్తామన్నారు. బడుగు బలహీన వర్గాల వారికి, సంక్షేమ పథకాలను అందించేందుకు సిద్ధంగా ఉన్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు రితీష్ రెడ్డి, కలసపాడు మండల తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జి అభ్యర్థి తెలుగుదేశం పార్టీ అభ్యర్థి బొజ్జా రోషన్న, మాజీ జడ్‌పిటిసి భూపాల్ రెడ్డి, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ సాధనకారి రంతు, కలసపాడు మండల అధ్యక్షులు వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యక్షులు పట్టాభిరెడ్డి, బిసి సెల్ మండల అధ్యక్షులు మల్లికార్జున, రోషిరెడ్డి, భద్రయ్య, రామాంజనేయరెడ్డి, చిరంజీవి, మాజీ సర్పంచులు బాల వెంకట్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ నాయకులు రంగారెడ్డి, లింగారెడ్డిపల్లి ఆర్మీ మస్తానయ్య, చెన్నారెడ్డి పల్లె టిడిపి నాయకులు శేఖర్, రెడ్డి బాలుడు, బాబు, వెంగయ్య, బాలరాజు, ఓబులేసు పాల్గొన్నారు.

ప్రతినీటి బొట్టు విలువైంది : జడ్జి

మాట్లాడుతున్న జడ్జి బాబా ఫక్రుద్దీన్, బహుమతులు పొందిన విద్యార్థులతో కెఎస్ఆర్ఎం కళాశాల సిబ్బంది

ప్రజాశక్తి - కడప/కడప అర్బన్

ప్రతి నీటి బొట్టు ఎంతో విలువైందని ఎవ్వరు కూడా నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని సీనియర్ సివిల్ జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ అన్నారు. ప్రపంచ నీటి దినోత్సవం సందర్భంగా కడప నగరంలోని తెలుగుగంగ ప్రాజెక్టులో నిర్వహించిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా జడ్జి ఎస్. బాబా ఫక్రుద్దీన్ పాల్గొని మాట్లాడారు. మార్చి 22 న ప్రపంచ జల దినోత్సవంగా నిర్వహించాలని ఐక్యరాజ్యసమితి తీర్మానించింది అని చెప్పారు. కార్యక్రమంలో చీఫ్ ఇంజనీర్ మల్లికార్జున రెడ్డి, ఎస్ ఈ శారద, సూపరిండెంట్ డి. వెంకటరామయ్య, సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్ కె. శ్రీనివాసులు, సూపరిండెంట్ ఆఫ్ ఇంజనీర్ కన్స్ట్రక్షన్స్ ఎస్. ఇలియాస్ బాష, అసిస్టెంట్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. మనోహర్, పారా లీగల్ వాలంటరీ జె.సురేష్ సహాయం, ఇంజినీర్లు, సిబ్బంది పాల్గొన్నారు. **కెస్ఆర్ఎం కళాశాలలో..** సివిల్ విభాగం, ఆలమ్ని అసోసియేషన్ విభాగం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీర్స్ కడప లోకల్ సెంటర్ వారి సంయుక్త ఆధ్వర్యంలో 'ప్రపంచ జల దినోత్సవం -2024' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జల వనరుల శాఖ విభాగం ఇరిగేషన్ సర్కిల్(కడప) సూపరింటెండెంట్ ఇంజినీర్ కె. శ్రీనివాసులు మాట్లాడుతూ భూమి మీద సకల జీవకోటీ రాశులకు నీరు ప్రాణదారమని చెప్పారు. నీటి వృధాను అరికట్టాలని తెలిపారు. కార్యక్రమం నిర్వహించిన సమన్వయ కర్తలను కళాశాల ఎమ్‌డి డాక్టర్ కందుల చంద్ర ఓబుల్ రెడ్డి (నాని) అభినందించారు. కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ టి.నాగేశ్వర ప్రసాద్.సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ ఎన్.అమరనాథ్ రెడ్డి, ఇన్‌స్టిట్యూట్ అఫ్ ఇంజినీర్స్ కడప సెంటర్ చైర్మన్ డాక్టర్ వి.ఆదినారాయణ రెడ్డి, ప్రోగ్రాం సమన్వయకర్తలు ఆచార్య టి.కిరణ్ కుమార్, కె.నివేదిత, సివిల్ ఇంజినీరింగ్ సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా పరీక్షలు

ప్రజాశక్తి - కడప అర్బన్

పదవతరగతి పరీక్షలు ప్రశాంతంగా కొనసాగుతున్నాయి. గణితం పరీక్షకు రెగ్యులర్, ప్రయివేట్ విద్యార్థులు 28,906 మంది హాజరయ్యారు. 613 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. రెగ్యులర్ విద్యార్థులు 28,586 మందికి గాను 28,105 మంది హాజరయ్యారు. 418 మంది గైర్హాజరయ్యారు. ప్రయివేట్ విద్యార్థులు 320 మందికి గాను 188 హాజరయ్యారు. 132 గైర్హాజరయ్యారు. 13 ఫ్లైయింగ్ స్వాడ్ బృందాలు 13 సెంటర్లను, డిఇఒ 7 సెంటర్లు, పరీక్షల పరిశీలకు వెంకటకృష్ణారెడ్డి 9 సెంటర్లు పరిశీలించారు.

సైబర్ సెక్యూరిటీపై అవగాహన

ప్రజాశక్తి - కడప అర్బన్

నాగార్జున మహిళా డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-3 ఆధ్వర్యంలో దత్తత గ్రామమైన ప్రకాష్‌నగర్‌లో శుక్రవారం సైబర్ సెక్యూటీ పై అవగాహన నిర్వహించారు. ఈ సందర్భంగా పిఒ అనంతలక్ష్మి మాట్లాడుతూ వ్యక్తిగత సమాచారం, ఫోన్, ఆధార్, పాన్ నంబర్లు ఎవరికి ఇవ్వకూడదని చెప్పారు. అపరచిత వ్యక్తులకు బ్యాంక్ అకౌంట్, పాన్, ఆధార్ నంబరు ఇవ్వకూడదని తెలిపారు. పొరపాటున ఇస్తే బ్యాంక్ సేవింగ్స్‌లో ఉన్న మొత్తం లూటీ అవుతుందని హెచ్చరించారు. సైలర్ క్రైం అనేక రకాలు ఉంటాయని తెలిపారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

30న కడపలో చంద్రబాబు రోడ్ షో

ప్రజాశక్తి - కడప అర్బన్

తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు రోడ్ షోలో భాగంగా ఈ నెల 30న జిల్లాకు రానున్నారు. జిల్లాలోని మైదుకూరు, ప్రొద్దుటూరు నియోజవర్గాలలో రోడ్ షో నిర్వహిస్తారు. మైదుకూరులో ప్రజాగళం నిర్వహిస్తారు. ప్రొద్దుటూరులో బహిరంగ సభలో పాల్గొంటారని టిడిపి నాయకులు వెల్లడించారు.

రిఫ్రిజరేటర్ అందిస్తున్న ఎల్ఐసి మహిళా ఉద్యోగ సంఘం నాయకులు

రిఫ్రిజిరేటర్, దుస్తులు వితరణ

ప్రజాశక్తి - కడప అర్బన్

ఎల్ఐసి ఉద్యోగుల సంఘం మహిళా సబ్ కమిటీ ఆధ్వర్యంలో ఉద్యోగులు కడప నగరంలోని 'బాసట చిల్డ్రన్స్‌హోమ్‌కు ఒక రిఫ్రిజరేటర్, 11 మంది విద్యార్థులకు దుస్తులు శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎల్ఐసి ఉద్యోగుల సంఘం శ్రామిక మహిళ కన్వీనర్ అమీనా పర్వీన్, ప్రధాన కార్యదర్శి రఘునాథరెడ్డి, ఉపాధ్యక్షులు అక్బర్ బాషా మాట్లాడుతూ ఎల్ఐసిలో పనిచేస్తున్న మహిళా సిబ్బంది ఒక సామాజిక బాధ్యతగా అందించిన విరాళాలతో ఈ కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. ప్రభుత్వాలు ఎంతో చేస్తున్నా, అది సరిపోదని, వ్యక్తులు, బాసట లాంటి సంస్థలు తమ విలువైన సమయాన్ని వెచ్చించి ఇలాంటి సేవా కార్యకలాపాలకు చొరవ చూపడం చాలా అవసరమన్నారు. బాసట సంస్థ చేస్తున్న పలు సామాజిక సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న దాతలకు సంస్థ బాధ్యులు బాలాజీ, కార్తీక్, ప్రభాకర్ కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మహిళా సబ్ కమిటీ సభ్యులు శ్రీవాణి, పద్మజాలత, వసుప్రద, లీలా లక్ష్మి యూనియన్ నేతలు రాజు, అయ్యవారు రెడ్డి, కుమార్, జయచంద్ర పాల్గొన్నారు.

ఫాతిమా మెడికల్ కళాశాలలో ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి - కడప

పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని శుక్రవారం సాయంత్రం కడప నగరంలోని ఫాతిమా మెడికల్ కళాశాలలో ఆ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ జావిద్ అహ్మద్ ఖురేషి ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు ఘనంగా నిర్వహించారు. ఇఫ్తార్ ఎందుకు ముఖ్య అతిథులుగా ఉప ముఖ్య మంత్రి అంజాద్‌బాష, మాజీ మంత్రి అహ్మదుల్లా, డిప్యూటీ మేయర్ ముంతాజ్ బేగం, వైసి రాష్ట్ర కార్యదర్శి అఫ్జల్ ఖాన్, టిడిపి నాయకులు అమీర్ బాబు, నజీర్ అహ్మద్, నగర ప్రముఖులు హాజరయ్యారు. రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రార్థనలు నిర్వహించారు. కార్యక్రమంలో కళాశాల వైద్యులు, విద్యార్థులు వారి తల్లిదండ్రులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

స్వీటు తిన్పిస్తున్న డిప్యూటీ సిఎం అంజాద్‌బాషా

ఫాతిమా మెడికల్ కళాశాలలో ఏర్పాటుచేసిన ఇఫ్తార్ విందులో ముస్లిములు

సిబ్బందికి సౌకర్యాలు కల్పించాలి : యుటిఎఫ్

ప్రజాశక్తి-కడప అర్బన్

సార్వత్రిక ఎన్నికలలో పాల్గొనే ఎన్నికల సిబ్బందికి తగిన సౌకర్యాలు కల్పించాలని యుటిఎఫ్ నాయకులు పేర్కొన్నారు. శుక్రవారం యుటిఎఫ్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎఒ కె.విజయ కుమార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మాదన విజయ కుమార్, పాలెం మహేష్‌బాబు మాట్లాడుతూ మే13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల విధుల్లో పాల్గొనే ఉద్యోగ, ఉపాధ్యాయులకు తగిన మినహాయింపులను, సౌకర్యాలను కల్పించడానికి తగు చర్యలు తీసుకోవాలనని విజ్ఞప్తి చేశారు. 58 సంవత్సరాల వయస్సు దాటిన ఉద్యోగ, ఉపాధ్యాయులకు, గర్భిణులకు, చిన్నపిల్లల తల్లులకు, అంగవైకల్యం, దీర్ఘకాలిక వ్యాధులతో బాధపడుతున్న వారికి, ఎన్నికల విధులనుండి మినహాయింపు ఇవ్వాలని కోరారు. ఎన్నికల విధుల నిర్వహణ సందర్భంగా తాగునీరు, భోజన, వసతి ఏర్పాట్లు చేపట్టాలని. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలలో అదనపు బలగాలతో పూర్తిస్థాయిలో పోలీసు బందోబస్తు నియమించాలని కోరారు. ఎన్నికల విధుల నిర్వహణ అనంతరం ఉద్యోగ, ఉపాధ్యాయుల స్వస్థలాలకు ఆర్‌టిసి బస్సులను నడుపాలని విజ్ఞప్తి చేశారు. యుటిఎఫ్ చేసిన వినతికి కలెక్టరేట్ పరిపాలనాధికారి సానుకూలంగా స్పందించారు. కార్యక్రమంలో యుటిఎఫ్ ఒంటిమిట్ట మండల అధ్యక్షుడు జి.గోపీనాథ్, చింతకొమ్మదిన్నె మండలం ప్రధాన కార్యదర్శి బి.చంద్రశేఖర్ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులపై వేధింపులు ఆపాలి : డివైఎఫ్ఐ

ప్రజాశక్తి - కడప అర్బన్

జిల్లాలోని కార్పొరేటు విద్యా సంస్థలు అడ్మిషన్ల పేరుతో ఉపాధ్యాయులపై ఒత్తిడి తీసుకువచ్చి వేధింపులకు పాల్పడుతోందని అటువంటి వాటిపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరనాల శివకుమార్ కోరారు. శుక్రవారం జిల్లా కార్యాలయంలో విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ప్రయివేట్ టీచర్లు అడ్మిషన్లు చేయకపోతే వేతనాలు కట్ చేస్తామని బెదిరిస్తున్నారన్నారు. ఇంకా విద్యా సంవత్సరం పూర్తవ్వకముందే ప్రయివేట్ ఉపాధ్యాయులపై అడ్మిషన్ల ఒత్తిడి తేవడం దారుణమన్నారు. ఇప్పటికే అడ్మిషన్లు చేయని వారిని వచ్చే విద్యా సంవత్సరం నుంచి రావద్దు అని చెబుతున్నారని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగాలు రాని నిరుద్యోగులు కార్పొరేటు విద్యా సంస్థలలో చేరితే ఒత్తిడికి లోనవుతున్నారని పేర్కొన్నారు. కార్పొరేటు విద్యా సంస్థల అడ్మిషన్ల పేరుతో ఒత్తిడి ఆపాలని, లేకుంటే వారికి మద్దతుగా డివైఎఫ్ఐగా పోరాడుతుందని చెప్పారు. సమావేశంలో నగర అధ్యక్షులు షేక్. షాకీర్,నగర ఉపాధ్యక్షులు విజయ్ పాల్గొన్నారు.

చీనీ తోటల పరిశీలన

ప్రజాశక్తి-చెన్నూరు

మండలంలోని బయనపల్లె(కొండపేట) గ్రామపంచాయతీలో చీని తోటలను వ్యవసాయ అధికారి, కెవికె శాస్త్రవేత్తలు మానస, జ్యోతిర్మయి, మండల వ్యవసాయ అధికారి కె. శ్రీదేవి శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగావారు రైతులకు సూచనలు, సలహాలిచ్చారు. చీనీ తోటల్లో నీటి యజామన్యం పద్ధతులు సరిగా చేసుకోవాలని తెలిపారు. చెట్టు చుట్టూ, 1.5 అడుగుల దూరంలో పిల్ల పాది కట్టి, నీరు చెట్టు మొదలుకు తగలకుండా చూడాలన్నారు. చెట్టు పాదుల్లో నీరు నిలువకూడదని, లేకపోతే బంక కారడం, వేరు కుళ్ళ తెగుళ్ల సమస్యలు అధికంగా ఆశిస్తాయన్నారు. బంక కారు తెగులు నివారణకు కుళ్లిన బెరడును పూర్తిగా గోకి, దానిని పొలానికి దూరంగా పడేయాలని అన్నారు, అలాగే బోర్డో పేస్టును పూయాలన్నారు, కొమ్మలపై వచ్చే బంక తెగులు నివారణకు కార్బెండిజం 1గ్రాముకు నీటికి కలిపి పిచికారీ చేయాలని పేర్కొన్నారు. వేరు కుళుతొలి లక్షణాలు సాధారణంగా ఎండాకాలంలో కనిపిస్తాయని ఈ తెగులు ఆశించిన చెట్ల వేర్లు కుళ్లి, పోషకాలు అలాగే నీరు చెట్టుకు అందకుండా పోయి చెట్లు ఎండిపోతాయని తెలిపారు. వేర్లు పరిక్షిస్తే కుళ్లిన వాసన గమనించవచ్చని చెప్పారు. తెగులు సోకిన చెట్లు విపరీతంగా పూత వచ్చి, కాయలు ముదిరిపోయేలోగా చెట్లు వాడి ఎండిపోతాయని పేర్కొన్నారు.

కార్పొరేట్ విద్యా సంస్థల్లో చేరొద్దు : ఎస్ఎఫ్ఐ

కడప అర్బన్ : కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులు చేరి భవిష్యత్ నాశనం చేసుకోవద్దు అంటూ స్థానిక గాంధీనగర్ మున్సిపల్ హైస్కూల్ వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు కరపత్రాలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మనోజ్ మాట్లాడుతూ కార్పొరేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులు చేరి మార్కులు, ర్యాంకుల కోసం విద్యార్థుల భవిష్యత్ నాశనం చేసుకోవద్దని విద్యార్థులను, వారి తల్లిదండ్రులను కోరారు. కార్పొరేట్ విద్యాసంస్థలు లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ మార్కులు, ర్యాంకుల కోసం విద్యార్థులను మానసికంగా వేధిస్తూ వారి ఆత్మహత్యలకు కారణం అవుతున్నాయని పేర్కొన్నారు. అలాంటి విద్యాసంస్థల్లో విద్యార్థులను చేర్పించొద్దని కోరారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో క్వాలిఫైడ్ అధ్యాపకులు ఉంటారని, నాణ్యమైన విద్య అందుబాటులో ఎంటుందని తెలిపారు. ప్రభుత్వ విద్యాసంస్థలతో పాటు స్థానికంగా ఉన్న ప్రయివేట్ విద్యాసంస్థల్లో విద్యార్థులను చేర్పమని కోరారు. కార్పొరేట్ ధనదాహానికి మీ పిల్లల భవిష్యత్తు బలిచేయొద్దని విజ్ఞప్తి చేశారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్‌సిసెల్ జిల్లా అధ్యక్షులు వినోద్‌కుమార్

బస్సు యాత్రను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి- కడప

2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఈనెల 27న ప్రొద్దుటూరులో నిర్వహించబోయే బస్సు యాత్రలో వైసిపి నాయకులు, శ్రేణులు, అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆ పార్టీ ఎస్‌సి సెల్ జిల్లా అధ్యక్షులు సి. హెచ్ వినోద్ కుమార్, ఎస్‌టి సెల్ జిల్లా అధ్యక్షులు వేణుగోపాల్‌నాయక్ పిలుపునిచ్చారు. శుక్రవారం వైసిపి జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఇడుపులపాయ వైఎస్ఆర్ ఘాట్‌లో తన తండ్రికి నివాళులర్పించిన అనంతరం ప్రొద్దుటూరులో నిర్వహించబోయే బస్సుయాత్రలో పాల్గొంటారన్నారు. దళితులందరూ పార్టీలకు అతీతంగా పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. జగన్మోహన్ రెడ్డిని రెండో సారిగా ముఖ్య మంత్రి చేసు కోవాలని అన్నారు. సమా వేశంలో ఉప్పల పాటి యోబు, రాష్ట్ర ఎస్‌సి సెల్ అధికార ప్రతినిధి డాక్టర్ వింగ్, జిల్లా అధ్యక్షులు శివనాయక్, జిల్లా అధ్యక్షుడు శివ నాయక్. రాజు, పాల్గొన్నారు.



నీళ్ల ట్యాంక్ వద్ద నిల్వ ఉన్న పేడ దిబ్బలు

అపరిశుభ్రతకు నిలయం..ఉపరితల జలాశయం

ప్రజాశక్తి -ఖాజీపేట

మండలం పరిధిలోని పాటిమీదిపల్లె గ్రామంలో అనకాలమ్మ ఆలయానికి వెళ్లే మార్గంలో ప్రజలు దాహార్తి కోసం నిర్మించిన ఉపరితల జలాశయం అపరిశుభ్రతకు నిలయంగా మారింది. ఉపరితల జలాశయం దగ్గరగా స్థానికులు చెత్త చెదారాన్ని పడేయడంతో పాటు పేడ దిబ్బలు నిర్మించారు. దీంతో ట్యాంక్ చుట్టూ పరిసరాలు అపరిశుభ్రంగా మారాయి. వ్యర్థాల వల్ల తాగు నీరు కలుషితమయ్యే ప్రమాదం లేక పోలేదని స్థానికులు ఆందోళన చెందు తున్నారు. పేడ దిబ్బలు లేకుండా చర్యలు చేపట్టి సమస్య ను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. పంచాయతీ అధికారులు, నీటి సరఫరా విభాగం అధికారులు తక్షణం స్పందించి సమస్యను తీర్చాలంచాలని విజ్ఞప్తిచేశారు.


పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో టిడిపిలో చేరిన యువకులు

50 మంది యువత టిడిపిలో చేరిక

ప్రజాశక్తి - మైదుకూరు

పట్టణానికి చెందిన 50 మంది యువత టిడిఎమ్మెల్యే అభ్యర్థి పుట్టా సుధాకర్ యాదవ్ సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. శుక్రవారం స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో యువకులను పుట్టా సుధాకర్ యాదవ్ పార్టీ కండువా వేసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రం బాగుండాలి అంటే కేవలం ఒక చంద్రబాబు నాయుడుతోనే సాధ్యమవుతుందని ప్రతి ఒక్కరు తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. మణి, కిరణ్, యూనుస్, జయప్రకాష్, సాయి తదితరులు పార్టీలో చేరిన వారు ఉన్నారు. కార్యక్రమంలో పట్టణ యువత సునీల్, నరసింహులు పాల్గొన్నారు.

వైసిపిలోకి టిడిపి కార్యకర్తలు..

పోరుమామిళ్ల : మండలంలోని చల్లగిరిగల పంచాయతీలోని కిష్టంపల్లి గ్రామానికి చెందినగాజులపల్లి సీతారాంరెడ్డి, గాజులపల్లి తిరుపతిరెడ్డి, పోలు గురువు రెడ్డి, బండి చెన్నారెడ్డి, బండి శ్రీనివాస్ రెడ్డి, బండి రమణారెడ్డి, బండి జయరాం రెడ్డి, బండి రాఘవరెడి వైసిపిలో చేరారు. రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవి ప్రకాష్ రెడ్డి, పిఆర్ అడ్వయిజర్ నాగార్జున రెడ్డి సమక్షంలో వైసిపి తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపు రాబోవు జగనన్న ప్రభుత్వానికి తమ వంతు సాయంగా పార్టీలో చేరుతున్నామన్నారు. ఈ ఐదు సంవత్సరాలు పాలనలో రాష్ట్రం సుభిక్షంగా అభివృద్ధి సంక్షేమ పథకాలు ధ్యేయంగా పాలన సాగించారన్నారు. మరొక్కసారి జగన్మోహన్‌రెడ్డిని సిఎంను చేసుకుని మరింత అభివృద్ధి సాధిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఆప్కోస్ డైరెక్టర్ కళ్యాణ్ చక్రవర్తి, యువ నాయకులు చిత్తా గిరి ప్రణీత్ రెడ్డి, జడ్‌పిటిసి ముత్యాల ప్రసాద్, నారాయణరెడ్డి, కొండ రమణారెడ్డి, రమేష్ రెడ్డి, వెంకటరామిరెడ్డి, సర్పంచ్ గుర్రయ్య పాల్గొన్నారు

26న శ్రీఈశ్వరీదేవి మఠంలో బహిరంగ వేలం

ప్రజాశక్తి - బ్రహ్మంగారి మఠం

బ్రహ్మంగారి మఠంలో వెలసిన శ్రీఈశ్వరీదేవిమఠంలో అమ్మవారి చీరలు, మరుగుదొడ్లు నిర్వహణ రుసుం వసూలు చేయడానికి ఈనెల 26 బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు శ్రీ ఈశ్వరీదేవి మఠం కార్యనిర్వహణ అధికారి జగన్మోహన్ రెడ్డి తెలిపారు. ఈఏడాది ఏప్రిల్ 1 నుంచి ఏడాదిపాటు మాత్రమే హెచ్చు పాటదారుడికి హక్కులుంటాయన్నారు. మరుగుదొడ్ల వేలం ప్రకటనకు డిపాజిట్ రూ. 30 వేలు, అమ్మ వారి చీరల వేలం పాటకు డిపాజిట్ రూ. 20 వేలు నగదు చెల్లించాలన్నారు. వేలం పాట సమయం మంగళవారం మధ్యాహ్నం మూడు గంటలకు నిర్వహిస్తారన్నారు.

ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు

ప్రజాశక్తి - మైదుకూరు

ఎన్నికల నిబంధన ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మైదుకూరు అర్బన్ సీఐ ఎ.పి మస్తాన్ శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఎన్నికల నియమావళి అమల్లోకి వచ్చిన వెంటనే ఫ్లయింగ్ స్క్వాడ్‌లను ఏర్పాటు చేశారని, నిరంతర నిఘా ఉంటుందని తెలిపారు. రాజకీయ పార్టీలు, సామాజిక మాధ్యమాల గ్రూప్ అడ్మిన్లు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎవరైనా ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని తెలిపారు. రాజకీయ పార్టీలు ఒకరిపై ఒకరు రెచ్చగొట్టేలా విమర్శలు చేయడం దీనికి ప్రతి విమర్శలు చేయకూడదన్నారు. రెచ్చగొట్టేలా, శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేసినా వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. గ్రూపులలో ఎవరు పోస్టు చేసిన వారితోపాటు గ్రూపు అడ్మిన్ బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు.

నిర్భయంగా ఓటేయాలి : తహశీల్దార్

ప్రజాశక్తి- దువ్వూరు

మండల కేంద్రంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయం నుంచి మూడు రోడ్ల కూడలి వరకు 'అందరం ఓటు వేద్దాం..ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేద్దాం' అంటూ ర్యాలీ నిర్వహించారు. స్థానిక మూడు రోడ్ల కూడలి వద్ద మానవహారం చేస్తూ, ఓటర్లతో కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా తహశీలాదర్ ఉమారాణి మాట్లాడుతూ అందరం కలిసి ఓటు వేద్దాం అనే కార్యక్రమం ద్వారా ప్రజలను చైతన్యవంతలను చేస్తున్నామేని చెప్పారు. ప్రతి ఒక్కరు నిర్భయంగా ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుదామని చెప్పారు. ఎవరు భయపడాల్సిన అవసరం లేకుండా నిర్భయంగా ఓటు వేయాలని ఆమె తెలిపారు. కార్యక్రమంలో ఎంపిడిఓ సుగుణశ్రీ, ఎస్ఐ శ్రీనివాసులు, ఆర్ఐ జాన్సన్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలచే ప్రతిజ్ఞ చేయిస్తున్న తహశీల్దార్, ఎస్ఐ

బహిరంగ ప్రదేశాలలో చెత్త వేస్తే జరిమానా

ప్రజాశక్తి- పులివెందుల టౌన్

బహిరంగ ప్రదేశాలలో చెత్తను వేస్తే జరిమానా విధిస్తామని మున్సిపల్ కమిషనర్ వెంకటరమణారెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన స్థానిక మున్సిపాలిటీలోని పలు వీధులల్లో పర్యటించి శానిటరీ సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ముద్దనూరు రోడ్, జూబ్లీ బస్టాండ్ దగ్గరున్న పెద్దకాలువను పరిశీలించి అక్కడ కాలువనందు చెత్తను వేయకూడదని వేస్తే జరిమానా విధిస్తామని పరిసర ప్రాంతాల ప్రజలకు సూచించారు. చెత్తను వేయకుండా, ఒక కంచెని ఏర్పాటు చేసి చర్యలు తీసు కోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ఇంటింటి తడి, పొడి చెత్తలను వేరు చేసి ఇవ్వాలని పుర ప్రజలకు అవగాహన కల్పించారు. చెత్తను ప్రజలు బహిరంగంగా వేయకుండా వార్డులో పర్యటించి అవగాహనా కల్పించాలని శానిటేషన్ సిబ్బందికి సూచించారు. జండామాను వీధిలో రోడ్డుపై ఉన్న గుంతను పూడ్చివేసి మరమ్మతు చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. అనంతరం తడి, పొడి చెత్తలను అన్‌లోడింగ్ పాయింట్‌ని పరిశీలించారు. కార్యక్రమంలో మున్సిపల్ డిఇ సురేంద్ర, శానిటరీ ఇన్‌స్పెక్టర్ మురళీధర్ , సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్య సిబ్బందికి సూచనలిస్తున్న మున్సిపల్ కమిషనర్

విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద లీకేజీ అవుతున్న నీరు

ఆర్‌టిపిపి పైప్‌లైన్‌కు లీకేజీలు

ప్రజాశక్తి - చాపాడు

మైదుకూరు– ప్రొద్దుటూరు ప్రధాన రహదారిపై పలు ప్రాంతాల్లో థర్మల్ పైపులైనుకు అధికంగా లీకేజీలు ఏర్పడ్డాయి. దీంతో నీరు వృధాగా పోవడమే కాకుండా లీకేజీ ప్రాంతాల్లో అపరిశుభ్రత చోటు చేసుకుంటుంది. చాపాడులోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద రెండు ప్రాంతాల్లో లీకేజీ ఏర్పడింది. అలాగే పల్లవోలు వద్ద పంట పొలాల్లో కూడా నీరు వృథా అవుతోంది. బ్రహ్మసాగర్ నుంచి థర్మల్ పవర్ ప్లాంట్‌కు నీటి అవసరాల కోసం పైపులైను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. కాశినాయన ఆశ్రమం వద్ద కూడా పైపులైన్ నుంచి నీరు లీకేజ్ కావడంతో వారికి ఇబ్బందికరంగా మారింది. నీటిని డ్రెయినేజీ కాలువకు అనుసంధానం చేయడం వల్ల సమస్య కాస్త తగ్గుముఖం పట్టింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు పైపులైన్‌కు ఏర్పడిన లీకేజీలకు మరమ్మతులు వెంటనే పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు. గతంలో కాశినాయన వృద్ధాశ్రమం వద్ద ప్రారంభంలో చిన్నపాటి లీకేజీ ఏర్పడి తర్వాత అధికంగా నీరు వచ్చేది. కాబట్టి గతంలో జరిగిన సంఘటన దృష్టిలో ఉంచుకొని లీకేజీలకు త్వరగా మరమ్మతులు చేపడితే ఉపయోగకరంగా ఉంటుంది.

ఎన్నికల నియమావళి పాటించాలి : సిఐ

ప్రజాశక్తి - ముద్దనూరు

ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలని ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని సిఐ దస్తగిరి, ఎస్ఐ మైనుద్దీన్ అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ఎన్నికల నిబంధనలు పాటించాలన్నారు. ఫ్లైయింగ్ స్క్వాడ్ ఏర్పాటు చేశామని నిరంతరం ప్రత్యేక నిఘా ఉంటుందన్నారు. రాజకీయ పార్టీలు, సామాజిక మాధ్యమాల అడ్మిన్లు ఎన్నికల నియమావళిని ఉల్లంఘించకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదన్నారు. ప్రజలు, నాయకులు సహకరించాలని సిఐ, ఎస్ఐ కోరారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిఐ, ఎస్ఐ

కార్యక్రమంలో మాట్లాడుతున్న సిడిపిఒ రాజేశ్వరి

లింగనిర్ధారణ చట్టరీత్యా నేరం

ప్రజాశక్తి - జమ్మలమడుగు రూరల్

లింగనిర్ధారణ చేయడం చట్టరీత్యా నేరమని ఐసిడిఎస్ సిడిపిఒ రాజేశ్వరి అన్నారు. శుక్రవారం స్థానిక ఐసిడిఎస్ ప్రాజెక్‌లో భేటీ బచావో బేటి పడావోలో భాగంగా జమ్మలమడుగు, గూడెం చెరువు సెక్టార్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఐసిడిఎస్ సిడిపిఒ మాట్లాడుతూ బాలలకు సంబంధించిన చట్టాల పైన ప్రతి అంగన్వాడీ కార్యకర్త అవగాహన కలిగి ఉండాలన్నారు. ఆడపిల్లలను గౌరవించాలని, వారి జననాలను ప్రోత్సహించాలన్నారు. గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు చేయించడం నేరమని చెప్పారు. వీటిని ప్రోత్సహించినా, లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకున్నా చేసిన వారు శిక్షార్హులు అవుతారని తెలియజేశారు. జిల్లా బాలల పరిరక్షణ విభాగం కౌన్సిలర్ మహేష్ మాట్లాడుతూ పిల్లలు, మహిళల రక్షణ కోసం ఉన్నటువంటి హెల్ప్ లైన్ నెంబర్స్ పై అవగాహన కల్పించడంతోపాటు గ్రామస్థాయిలో ఉన్న అడల్ట్ పిల్లల డేటాను ప్రతి అంగన్వాడి సెంటర్లో కలిగి ఉండాలని తెలియజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ సునీత, గౌసియా, బిపిసి రమేష్, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు. **చెన్నూరు :** బాల బాలికల చదువులను ప్రోత్సహించి సమాజాభివృద్ధికి దోహదపడాలని అంగన్వాడీ సూపర్‌వైజర్లు నాగరత్నమ్మ, గుర్రమ్మ అన్నారు, జిల్లా మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ పథక సంచాలకులు శ్రీ లక్ష్మి ఆదేశాల మేరకు బేటి బచావో బేటి పడావో కార్యక్రమంలో భాగంగా చింతకొమ్మదిన్నె ఐసిడిఎస్ పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలకు ప్రాజెక్టు పరిధిలోని చెన్నూరు అంగన్వాడీ సెంటర్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బాలల సంరక్షణ విభాగం లీగల్ అధికారి పిఆర్ సునీత రాజు, ఒఆర్‌డబ్ల్యు ప్రసన్న లక్ష్మి, ప్రాజెక్టు పరిధిలోని అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

నీరే జీవనాధారం : ప్రిన్సిపల్

వేంపల్లె : భూమి మీద నివసిస్తున్న అన్ని ప్రాణులకు నీరే జీవనాధారమని ప్రిన్సిపల్ డాక్టర్ చెరసాల యోగాంజనేయులు అన్నారు. శుక్రవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రపంచ జల దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నీరు లేకపోతే భూమి మీద జీవమే ఉండేది కాదన్నారు. సమస్త జీవజాలానికి ప్రాణాధారమైన నీటి ప్రాముక్యతను తెలియపరచడానికి ప్రతి సంవత్సరమూ మార్చి 22 న ప్రపంచ జల దినోత్సవంగా నిర్వహించుకుంటున్నామని చెప్పారు. నీటిని సంరక్షించుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అ బాధ్యతను విస్మరిస్తే తీవ్ర పరిణామాలు ఎదురుకోవాల్సి వస్తుందని తెలిపారు. వాతావరణ మార్పు ప్రభావాలు, జనాభా పెరుగుతున్న కొద్దీ, మన అత్యంత విలువైన వనరులను రక్షించు కోవాలని కోరారు. ప్రజారోగ్యం, శ్రేయస్సు, ఆహారం, వ్యవస్థలు, ఆర్థిక ఉత్పాదం, పర్యా వరణ సమగ్రత అన్నీ బాగా పని చేయాలంటే నీటిపైనే ఆధారపడి ఉన్నాయని చెప్పారు. భావి తరాలకు నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఉందని చెప్పారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఓబుల్ రెడ్డి, అధ్యాపకులు షఫీవుద్దీన్, రాజారెడ్డి, పీడీ తేజేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

అవార్డు అందిస్తున్న కె.సి.పుల్లయ్య ఫౌండేషన్ కుటుంబ సభ్యులు

కెసిపి ఫౌండేషన్ ఆధ్వర్యంలో 12వ సంస్మరణ సభ

ప్రజాశక్తి - ప్రొద్దుటూరు (పుట్టపర్తి సర్కిల్)

శుక్రవారం ఉదయం కొర్రపాడురోడ్డులోని కెసి పుల్లయ్య స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ వ్యవస్థాపకులు కె. కృష్ణవేణినమ్మ, కే. అనిల్ కుమార్, కె.సుశీల్ కుమార్, పి. వాసుదేవరావు ఆధ్వర్యంలో కీర్తిశేషులు కె.సి. పుల్లయ్య ద్వాదశ వర్ధంతి సంస్మరణ సభ, అలాగే కేసి పుల్లయ్య స్మారక జాతీయ పురస్కారాలు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విశ్రాంత ఐఎఎస్, స్పెషల్ చీఫ్ సెక్రటరీ అండ్ డైరెక్టర్ జనరల్, నేషనల్ మిషన్ ఫర్ క్లీన్ గంగా, మినిస్ట్రీ ఆఫ్ జల్ శక్తి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా అశోక్ కుమార్, సీనియర్ పబ్లిక్ హెల్త్ స్పెషలిస్ట్ డాక్టర్ సంతోష్ కుమార్ క్రాలేటి, సీనియర్ కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్ డాక్టర్ బి చంద్రశేఖర్, వైస్ ఛాన్సలర్ రుషి హుడ్ యూనివర్సిటీ శోబిత్ మాధుర్, తిరుమల తిరుపతి దేవస్థాన మాజీ ట్రస్ట్ బోర్డు మెంబర్ టీ మారుతీ ప్రసాద్ హాజరయ్యారు. పద్మశ్రీ వేలు ఆనందాచారికి (తెలంగాణ) కళారత్న, పద్మశ్రీ బసంతిదేవికి (ఉత్తరాఖండ్) హరితరత్న, డాక్టర్ కృతిభర్తీకు(రాజస్థాన్) సేవారత్న, డాక్టర్ సెట్టెం ఆంజనేయులుకు(ఆంధ్రప్రదేశ్) విద్యారత్న కింద పుల్లయ్య కె.సి. పుల్లయ్య స్మారక జాతీయ పుసర్కాలు అందుకున్నారు. . ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ రాయలసీమ రత్నగా పేరు పొందిన కీర్తిశేషులు కేసి పుల్లయ్య సంస్మరనార్థం ప్రతి సంవత్సరం పేద విద్యార్థిని విద్యార్థులకు ఉపకార వేతనాలతో పాటు వివిధ రంగాలలో సేవలు చేస్తున్నవారికి కళా రత్న, సేవా రత్న, విద్యారత్న, హరితరత్న పురస్కారాలు అందించటం పరిపాటిగా మారిందని చెప్పారు. అందుకు ఫౌండేషన్ వ్యవస్థాపకులు కెసి పుల్లయ్య కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలుపుతూ అభినందిస్తున్నట్లు వారు తెలిపారు. రానున్న రోజుల్లో మరిన్ని సేవా కార్యక్రమాలు తమ ఫౌండేషన్ ద్వారా చేయనున్నట్లు చేస్తామని సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున వివిధ కళాశాలల విద్యార్థిని విద్యార్థులు, ఫౌండేషన్ ద్వారా స్కిల్ డెవలప్మెంట్ కోర్సులు పొందుతున్న విద్యార్థులు, పలువురు సామాజిక సేవ తత్పరులు, కెసి పుల్లయ్య అభిమానులు పాల్గొన్నారు.

జిల్లా వాసి అప్జల్ జహాకు డాక్టరేట్

కడప : శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఉర్దూ విభాగ పరిశోధక సి. అప్జల్ జహాకు యూనివర్సిటీ డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. ఉర్దూ విభాగ ఆచార్యులు డాక్టర్ అమీనుల్లా ఆధ్వర్యంలో 'ఖవాతినే రాయసీమకి ఆదబి కిద్మత్' అనే అంశంపై పరిశోధన గ్రంథాన్ని సమర్పించినందుకు అప్జల్ జహాను డాక్టరేట్ వరించిందని కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఎం. డామ్లా నాయక్ తెలిపారు. ఈ సందర్భంగా ఉర్దూ విభాగ ఆచార్యులు, పరిశోధకులు, విద్యార్థిని విద్యార్థులతో పాటు కడప నగర సాహితీవేత్తలు, తండ్రి అమీర్ బాష, తల్లి గౌసియా బేగం విద్యార్థికి శుభాకాంక్షలు తెలిపారు.

నేడు వైవీయూ వ్యవస్థాపక దినోత్సవం

కడప అర్బన్ : యోగి వేమన విశ్వవిద్యాలయం 18వ వ్యవస్థాపక దినోత్సవం, కళాశాల ఉత్సవం ఈ నెల 23న క్యాంపస్‌లోని డాక్టర్ ఎపిజె అబ్దుల్ కలాం సెంట్రల్ లైబ్రరీ భవన ప్రాంగణంలో నిర్వహించనున్నట్లు ప్రిన్సిపల్ ప్రొఫెసర్ ఎస్.రఘునాథ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. వైవీయూ విసి చింతా సుధాకర్ అధ్యక్షత వహిస్తారని తెలిపారు. తిరుపతి ఎస్వి యూనివర్శిటీ విసి శ్రీకాంత్ రెడ్డి, వైఎస్ఆర్ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ యూనివర్శిటీ విసి ఆంజనేయ ప్రసాద్ హాజరవుతున్నారని పేర్కొన్నారు. న్యూఢిల్లీ ఎస్ఆర్ఎఫ్ ఫౌండేషన్ డైరెక్టర్ డాక్టర్ వై. సురేష్ రెడ్డి ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా హాజరవుతున్నారని తెలిపారు. గౌరవ అతిథిగా వైవీయూ రిజిస్ట్రార్ వై.పి. వెంకటసుబ్బయ్య రానున్నారని పేర్కొన్నారు. కార్యక్రమానికి టీచింగ్ స్టాఫ్, నాన్ టీచింగ్ స్టాఫ్, అకడమిక్ కన్సల్టెంట్స్, రీసెర్చ్ స్కాలర్స్, విద్యార్థులు హాజరుకావాలని తెలిపారు.

ఎన్నికల విధులకు దూరంగా ఉంచండి

కడప అర్బన్ : ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి నియోజవర్గానికి, సామాజిక వర్గానికి చెందిన రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డి, డిజిపి రాజేంద్రనాథ్‌రెడ్డిని ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి కోరారు. శుక్రవారం ద్వారాక నగర్‌లోని శ్రీనివాసరెడ్డి కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ ఇద్దరి అధికారులను గుప్పెట్లో పెట్టుకుని ఎన్నికల్లో లబ్ధిపొందాలని చూస్తున్నారని పేర్కొన్నారు. పోలీసులు టిడిపి అభ్యర్థులపై మాత్రమే కేసులు పెడుతున్నారని చెప్పారు. రెవెన్యూశాఖ ద్వారా ఇబ్బందులు సృష్టిస్తున్నారని తెలిపారు. డాక్టర్ సుధాకర్ హత్యకాండ, ఎంఎల్‌సి అనంతబాబు వ్యక్తిని చంపి డోర్ డెలివరీ చేశారని చెప్పారు. ఎన్నికలు పూర్తయ్యే వరకు ఇతర రాష్ట్రాలకు చెందిన అధికారులను ఇక్కడ వేయాలని కోరారు.

ఏర్పాట్లను పరిశీలిస్తున్న తులసిరెడ్డి, పార్టీ నాయకులు.

25న కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి - కడప

ఈ నెల 25న సాయంత్రం కడప జిల్లా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో కడపలోని ఆమీన్ ఫంక్షన్ ప్యాలెస్‌లో ఇఫ్తార్ విందు నిర్వహించనున్నట్లు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి అన్నారు. ఈ ఇఫ్తార్ విందు కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్. షర్మిల రెడ్డి హాజరవుతున్నట్లు తెలిపారు. షర్మిలారెడ్డి పర్యటన సందర్భంగా ఆయన ఇఫ్తార్ విందు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా తులసి రెడ్డి మాట్లాడుతూ రంజాన్ ముస్లిముల పవిత్ర పండుగ అని, రంజాన్ మాసంలోనే పవిత్ర గ్రంథం ఖురాన్ అవతరించిందని చెప్పారు. ఈ మాసంలో రోజా అంటే ఉప వాసం అని, ఉపవాసం వల్ల ఎదుటివారి ఆకలిని గుర్తిస్తారని తెలిపారు. ఇలా చేయడం వల్ల కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యాలు అదుపులో ఉంటా యని అన్నారు. ఏర్పాట్లను పరిశీలించిన వారిలో ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షులు నజీర్ అహ్మద్, పిసిసి ప్రధాన కార్యదర్శి అబ్దుల్ సత్తార్, కడప నగర కాంగ్రెస్ అధ్యక్షులు విష్ణు ప్రీతమ్ రెడ్డి, సంఘ సేవకుడు సలావుద్దీన్, లయన్ పి.ఖాసింఖాన్, ఆడిటర్, మాజీ డిప్యూటీ మేయర్ అరిపుల్ల సుజాత్ అలీ ఖాన్, అష్రఫ్ అలీ ఖాన్, ఖాదర్ బాషా, మోపూరు వెంకటరమణారెడ్డి, మూలంరెడ్డి ధ్రువ కుమార్ రెడ్డి, మల్లెం విజయ భాస్కర్, ప్రసాద్, బాబు, అమర్, సుబ్బరాయుడు, నరసింహారెడ్డి, వినయ్, రాజా పాల్గొన్నారు.

'అభివృద్ధి పేరుతో వ్యాపారులను ఇబ్బంది పెట్టారు'

ప్రజాశక్తి -పులివెందుల రూరల్

మాట్లాడుతున్న మధుసూదన్‌రెడ్డి

పట్టణంలో మూ డేళ్ల అబివృద్ధి పేరిట ఎన్నో ఇబ్బందులు పెట్టారని , అలాగే ఆర్య వైశ్యులు, వర్తకలను, వ్యాపారులతో వైసిపి నాయ కులు మోస పూరిత ఆత్మీయ సభలను ఏర్పాటు చేసి మోసం చేస్తున్నారని టిడిపి నాయకులు, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ తూగుట్ల మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఉదయం ఆయన తన నివాసంలో విలేకరులతో మాట్లాడుతూ వై.ఎస్. కుటుంబం కోసం ఆర్యవైశ్యులు, వ్యాపారులు ఎంతో త్యాగాలు చేశారని చెప్పారు. కానీ వైఎస్ కుటుంబీకులు వారికోసం ఏదైనా మేలు చేసి ఉంటే చెప్పాలన్నారు. ఎన్నో సంవత్సరాలుగా వెంకటేశ్వర స్వామి ఆలయం వెనుక బాగాన ఉన్న సులభ్ కాంప్లెక్స్ తొలగించాలని అడిగినప్పటికీ వారు తొలగించలేదని పేర్కొన్నారు. చివరకు తెలుగుదేశం పార్టీ తరపున తాము పోరాడి సులభ్ కాంప్లెక్స్‌ను తొలగించామని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీకి పులివెందులలోని వర్తకులు, ఆర్యవైశ్యులు, వ్యాపారస్తులంతా మద్దతు తెలిపితే అధికారంలోకి వచ్చిన వెంటనే వ్యాపారులకు తగినమేలు చేస్తామని పేర్కొన్నారు. మున్సిపాలిటీలో ఏ చిన్న సమస్య వచ్చినా వ్యాపారులు పరిష్కరించుకోలేని స్థితిలో ఉన్నారని వాపోయారు. పట్టణంలోని ప్రధాన వీధిలో అభివృద్ధి పనుల పేరిట మూడు సంవత్సరాలుగా పనులు చేశారని, దీని వల్ల వ్యాపారులు ఎంతగానో నష్టపోయారని పేర్కొన్నారు. ఈ నష్టాల గురించి వైసిపి నాయకులు ఆలోచించారా అని ప్రశ్నించారు. వైసిపి వల్ల పులివెందుల పట్టణంలోని వ్యాపారులకు నష్టమే కానీ మేలు జరగలేదని పేర్కొన్నారు. తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే పులివెందుల వ్యాపారస్తులకు తగిన న్యాయం చేస్తామని అన్నారు.

నాడు-నేడు నిధులు దుర్వినియోగం : ఎస్ఎఫ్ఐ

ప్రజాశక్తి-పోరుమామిళ్ల

నాడు -నేడు పనుల కోసం మంజూరైన నిధులను దుర్వినియోగం చేశారని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వీరపోగు రవి పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని ఇందిరానగర్ ఎంపిపిఎస్ పాఠశాలను బృందంతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాడు–నేడులో పాఠశాల అభివృద్ధికి కోసం రూ. 16 లక్షల నిధులను ప్రభుత్వం మంజూరు చేసిం దని చెప్పారు. కొందరి నిర్లక్ష్యం వల్ల సుమారు 50 బస్తాల సిమెంట్ గడ్డకట్టి దేనికీ పనికి రాకుండా పోయిందని వాపోయారు. అరకొరగా పనులు చేసి డబ్బులు స్వాహా చేశారని చెప్పారు. నిధులు మంజూరై ఏడాదైనా ఇంత వరకు పాఠశాలలో పూర్తి స్థాయిలో అభివృద్ధి పనులు చేపట్టలేదని వాపోయారు. పనుల్లో అక్రమాలకు, నిర్లక్ష్యానికి పాల్పడిన వారిపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు కిషోర్, సుమంత్ పాల్గొన్నారు.

గడ్డకట్టిన సిమెంట్ బస్తాలను చూపుతున్న ఎస్ఎఫ్ఐ నాయకుడు

కేజ్రీవాల్‌ను అరెస్టు చేయడం దారుణం

ప్రజాశక్తి - వేంపల్లె

ఢిల్లీ సిఎం కేజ్రీవాల్‌ను కుట్ర పూరితంగా ఇడి అరెస్టు చేయడం దారుణమని ఆమ్ అద్మీ పార్టీ జిల్లా కో–ఆర్డినేటర్ రహం తుల్లా, జిల్లా ఉపాధ్యక్షులు దాదాపీర్ పేర్కొన్నారు. శుక్రవారం వేంపల్లెలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభు త్వం లోక్‌సభ ఎన్నికల్లో ఓటమి భయంతో ప్రతిపక్ష పార్టీలపై దాడులు చేయడం సమ ంజసం కాదన్నారు. లిక్కర్ స్కాం పేరుతో ఆమ్ అద్మీ పార్టీ నాయకులపై, సిఎం కేజ్రీవాల్ పై కేసులు పెట్టించడం అప్రజాస్వా మ్యం అన్నారు. ఢిల్లీ సిఎంను అరెస్టు చేయడం చూస్తే బిజె పిలో భయం అనేది స్పష్టంగా కనిపి స్తోందని చెప్పారు. దేశ ప్రజలు పదేళ్ల పాటు బిజెపికి అవకాశం ఇస్తే ఏమి చేయని దద్దమ్మ ప్రభుత్వం అన్నారు. ఇడి, సిబిఐ సంస్థలను అడ్డం పెట్టుకొని అన్ని పార్టీల నాయకులను లొంగ తీసు కొనేందుకు ప్ర యత్నాలు చేస్తున్నట్లు ఆరో పించారు. రాబోవు ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వాన్ని ఇం టికి పంపించాలని ప్రజలను వారు కోరారు.

IN THE COURT OF THE 3rd ADDITIONAL JUNIOR CIVIL JUDGE :: KADAPA
O.S.No. 1030/2023

Shaik Anwar Hussian. **...Plaintiff**

Vs

Nagalarapu Ravi Teja, S/o N.Chinnaiah, aged 32 years, Hindu, Employee Working as a (M.N.O), in Government General Hospital (Rims), Kadapa. R/a. D.No.13/90-A, New Gandhi Nagar, Chennur (V)&(P)&(M), Y.S.R.Kadapa District. **...Defendant**

NOTICE

వాది మీ పైన రూ.4,12,428/– రిజిష్టర్ సింపుల్ ఆయకపు డాక్యుమెంటు ప్రకారము బాకి వున్నావు అని పై కోర్టులో దావా వేసి కోర్టు నుంచి సమను పంపగా నీవు తీసుకొనక వాపసు అయినందున మీరు పై కోర్టులో 26/3/2024 ఉదయం 10.30 గంటలకు హాజరై ఏమైనా ఆక్షేపణ వున్న ఎడల తెలుపుకోవలెను. లేనంతట పరోక్షముగా తీర్మానించబడును.

//By Court Order//

S.MASTHAN VALLI,
M.Com., L.L.B.,
Advocate & Notary,
Kadapa.

IN THE COURT OF THE 3rd ADDITIONAL JUNIOR CIVIL JUDGE :: KADAPA
O.S.No. 778/2023

Vutti Sowbhagya Lakshmi having died her L.Rs. Vutti Bala Chandrudu and others. **...Plaintiffs**

Vs

Hariyapureddy Bharathi, W/o B.Adhinarayana Reddy, Aged 42 years, Hindu, R/a. Plot No.407, Victory Apartment, Beside State Bank of India, Yarramukkapalli Branch, Kadapa City, Kadapa District (A.P). **...Defendant**

దావా సమను

వాది మీ పైన దావా రిజిష్టర్ సేల్ డీడి వాది పేరుతో రిజిష్టరు అగ్రిమెంటు ప్రకారము తారీఖు 12.01.2016 ప్రకారము చేయించువలెనని దావా వేసి మీకు సమను పంపగా తీసుకొననందున మీరు పై కోర్టులో 28.3.2024వ తేదీన ఉదయం 10.30 గంటలకు పైకోర్టులో హాజరై ఏమైనా ఆక్షేపణల వున్న ఎడల తెల్పుకోవలెను. లేనంతట పరోక్షముగా తీర్మానించబడును.

//By Court Order//

S.MASTHAN VALLI,
M.Com., L.L.B.,
Advocate & Notary,
Kadapa.

GOVERNMENT OF INDIA
MINISTRY OF FINANCE
DEBTS RECOVERY TRIBUNAL-2
1st Floor, Trivent Complex, Abids, Hyderabad-500001
R.C.No. 515 of 2018
In O.A.No. 1916/2017

Between
State Bank of India, Kadapa Main Branch, 7 Roads, Kadapa, Andhra Pradesh. **...Certificate Holder**

AND

1.Sri V.Murali Krishna, S/o Sri Subbarayudu, R/o H.No.101/47, Viswanathampuram, Kadapa, A.P. **Certificate Debtor No.1**

2.Sri C.Hari Babu, S/o C.Sheshaiah, R/o H.No.2-281-B-1, Chinna Chowkh, 2/1 to 2-450, Kadapa Mandal, Kadapa, A.P. **Certificate Debtor No.2**

(Both are R/o Kadapa)

NOTICE OF DEMAND TO DEFENDANTS/ CERTIFICATE DEBTORS

To,

Take notice that R.C.No 515 of 2018 in O.A No 1916/2017 has been forwarded by the Honourable Presiding Officer. Debts Recovery Tribunal-2, Hyderabad for recovery of an amount of Rs.17,69,250 (Rupees Seventeen Lakhs Sixty Nine Thousand Two Hundred a Fifty Only) plus interest and costs from you. You,the Defendants are hereby required to pay the amount of this notice by way of Demand Draft to be drawn in favour of "Oebts Recovery Tribunal-2, Hyderabad" within 15 days from the date of publication of this notice. In case of default ,steps will be taken under Rule 4 and 5 of the second schedule of Income Tax Act.1961 and section 25 to 29 of Recovery Debts Due to Banks & Financial Institutions Act, 1993.

Date : 22/03/2024

G.BHANU PRAKASH
Recovery Officer-1